రిజర్వేషన్లు ఎత్తేస్తే ఎలా

బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్

సమావేశంలో పాల్గొన్న వక్తలు

అమీర్‌పేట్ మే 7: బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేశ్ అధ్యక్షతన మంగళవారం అమీర్‌పేట్‌లోని టూరిజం ప్లాజాలో రాజ్యాంగ రక్షణ–రిజర్వేషన్ల్ పరిరక్షణపై అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయ, ప్రాంతీయ పార్టీల నాయకులు, విద్యార్థి నాయకులు, రాజ్యాంగ నిపుణులు, మేధావులు, ఉద్యమకారులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. అనంతరం బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్‌తో పాటు వక్తలు మాట్లాడుతూ..అట్టడుగు వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందకముందే రిజర్వేషన్‌లను ఎత్తేస్తే ఎలా అనే అంశంపై వివిధ పార్టీలకు చెందిన నాయకులు మాట్లాడారు. రిజర్వేషన్లు ఎత్తివేత ఆరోపణలపై ప్రధాని స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు,హరగోపాల్, మాజీ ఎమ్మెల్యే శ్రీరాములు, అనిల్, సింహాద్రి, బాల మల్లేష్, ఊర్మిళ పాల్గొన్నారు.

కిషన్‌రెడ్డికి మద్దతుగా ఎమ్మార్పీఎస్ ప్రచారం

ఉస్మానియా యూనివర్సిటీ, మే 7: పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ ఎంపీ స్థానానికి బీజేపీ తరపున పోటీ చేస్తున్న కిషన్‌రెడ్డికి మద్దతుగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలోని వివిధ బస్తీలో ప్రచారం నిర్వహించారు. ఓయూ అభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయించిన విద్యార్థుల పక్షపాతి కిషన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. 30 ఏళ్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని గుర్తించి, సామాజిక న్యాయానికి అండగా నిలిచిన ఏకైక ప్రధాని మోదీయేనని గుర్తు చేశారు.

ఆరు గ్యారెంటీలు ఏమైనయ్?

- బీఆర్ఎస్‌తోనే కంటోన్మెంట్ అభివృద్ధి సాధ్యం
- బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా

బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల ప్రచారం

కంటోన్మెంట్/మారేడ్‌పల్లి, మే 7: కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కారు జోరు కొనసాగుతున్నది. మంగళవారం ఒకటో వార్డులోని చింతల్ బస్తీ, పెద్దతోకట్టలో మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కంటోన్మెంట్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితకు మద్దతుగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జక్కుల మహేశ్వర్‌రెడ్డి కరపత్రాలు ప్రజలకు పంపిణీ చేసి అభివృద్ధి కోసం పాటు పడే బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి ఆగిపోయిందని, పనులేవీ జరగడం లేదని విమర్శించారు. కంటోన్మెంట్‌లో అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్‌కే ఓటేయాలని కోరారు. ఈ ప్రచారంలో మధు, కృష్ణ, బలరామ్, రామ్, నరేందర్, సదానంద్, మురళి, కిశోర్, శివ, థామస్ తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్‌లో నివేదిత గెలుపు ఖాయం

దివంగత మాజీ ఎమ్మెల్యే జి. సాయన్న కంటోన్మెంట్ ప్రజలకు చేసిన సేవలు, బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ఉప ఎన్నికల్లో అభ్యర్థి జి. నివేదిత గెలుపునకు దోహదపడుతాయని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు రావుల సతీష్ అన్నారు. మంగళవారం కంటోన్మెంట్ ఐదో వార్డులోని కాకాగూడ, బాలాజీ కాలనీ తదితర ప్రాంతాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి జి. నివేదితకు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా రావుల సతీష్ మాట్లాడుతూ...ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి జి. నివేదితకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. కంటోన్మెంట్ ప్రాంతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను మాజీ సీఎం కేసీఆర్, దివంగత మాజీ ఎమ్మెల్యే జి. సాయన్న చొరవతో ప్రజలు లబ్ధి పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, గిరి, సురేందర్, నరేశ్, నవీన్, మన్యం జిత్తేస్, శాంతి, నవీన్, కుశల్, విజయ్ వెంకటప్ప పాల్గొన్నారు.

రెజిమెంటల్‌బజార్‌లో....

మోండా డివిజన్ రెజిమెంటల్‌బజార్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి జి. నివేదితకు మద్దతుగా జీహెచ్ఎంసీ మాజీ కో ఆప్షన్ సభ్యుడు సి.ఎన్ నర్సింహ ముదిరాజ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అశోక్, సతీష్, మాధురి, క్రిష్టోఫర్, ప్రవీణ్, సాయి ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాకాగూడలో బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు రావుల సతీష్, బీఆర్ఎస్ నాయకులు

ఇదిగో మన సాయన్న బిడ్డ..

పెద్దతోకట్టలో మహిళకు కరపత్రం అందజేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని చూపిస్తున్న కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి

మన గుర్తు కారు మరువొద్దు

చింతల్ బస్తీలో కరపత్రం అందజేస్తూ ఇంటింటి ప్రచారం చేస్తున్న కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, పార్టీ నాయకులు

రెజిమెంటల్‌బజార్‌లో బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేస్తున్న జీహెచ్ఎంసీ మాజీ కో ఆప్షన్ సభ్యుడు సీఎన్. నర్సింహ, బీఆర్ఎస్ నాయకులు

రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం..

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



బేగంపేట్‌లోని చికోటి గార్డెన్స్‌లో వాకర్స్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బేగంపేట్ మే 7: బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం లభిస్తుందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకోసం మంగళవారం బేగంపేట్ కార్పొరేటర్ మహేశ్వరి, స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి బేగంపేట్ డివిజన్‌లోని చికోటి గార్డెన్స్‌లో వాకర్స్‌తో ముఖాముఖి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ...బీఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు శ్రీహరి, డివిజన్ ప్రధాన కార్యదర్శి నరేష్, ఆరీఫ్, సి సత్యనారాయణ, శ్రీనివాస్, ఇన్‌చార్జి రాధాకృష్ణ పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధి నివారణకు కృషి చేయాలి

అదనపు డీఎంహెచ్‌ఓ నిర్మాలా ప్రభావతి

కుష్ఠు వ్యాధి నివారణపై చర్చిస్తున్న ఎయిడ్స్,లెప్రసీ అదనపు డీఎంహెచ్‌ఓ నిర్మాలా ప్రభావతి ,ఎస్పీహెచ్‌ఓ డాక్టర్ సక్కుబాయి తదితరులు

సికింద్రాబాద్,మే 7: కుష్టి వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎయిడ్స్ ,లెప్రసీ అదనపు డీఎంహెచ్‌ఓ నిర్మాలా ప్రభావతి అన్నారు. మంగళవారం సీతాఫల్‌మండి యూపీహెచ్‌సీలో సెట్విన్ విద్యార్థులు,వారి తల్లిదండ్రులతో కుష్ఠు వ్యాధి నివారణపై సీతాఫల్‌మండి యూపీహెచ్‌సీ ఎస్‌సీహెచ్‌ఓ డాక్టర్ సక్కుబాయి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎయిడ్స్,లెప్రసీ అదనపు డీఎంహెచ్‌ఓ నిర్మాలా ప్రభావతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. సీతాఫల్‌మండి క్లస్టర్ వైద్య అధికారులు తమ తమ ప్రాంతాల్లో కుష్ఠు వ్యాధి నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అలాగే సెట్విన్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని ,కుష్ఠు వ్యాధి ఉంటే మందులు ఇచ్చి నివారించాలని సూచించారు.వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి కుష్ఠు వ్యాధి గ్రస్తులను గుర్తించి చికిత్సను అందించాలని సీతాఫల్‌మండి యూపీహెచ్‌సీ ఎస్‌పీహెచ్‌ఓ డాక్టర్ సక్కుబాయి అన్నారు.ఈసందర్భంగా సెట్విన్ విద్యార్థులకు ,వారి తల్లిదండ్రులకు కుష్టి వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను వివరించారు.

ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది డిప్యూటీ పారా వైద్య అధికారులు అజ్మీరా రమేశ్ నాయక్, రాధా కిషన్,సరళా దేవి,లింగ నాయక్‌లతో పాటు దాదాపు 100 మంది సెట్విన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

- పద్మారావుగౌడ్ ఎన్నికల ప్రచార చిత్రాలు



ప్రచారానికి లేదు సమయం..సమయం దొరికినప్పుడు బోయిగూడలో ఛాయ్ తాగుతున్న ఇద్దరు మిత్రులు

భోలక్‌పూర్‌లో ప్రజలకు అభివాదం చేస్తున్న పద్మారావు, తలసాని

మల్లన్న గుడి వద్ద పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న పురోహితులు



ఐడీహెచ్ కాలనీలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న పద్మారావు, తలసాని

కారు గుర్తుకు ఓటు వేయాలంటూ వినూత్నంగా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ అభిమానులు

ప్రచారంలో భాగంగా తీన్‌మార్ డ్యాన్స్ చేస్తున్న బీఆర్ఎస్ మహిళా కార్యకర్తలు

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

రవీంద్రభారతి, మే 7 : పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని, అవినీతి రహిత పరిపాలన తీసుకురావాలని జన సేవా సంఘ్ సామాజిక సంస్థ ప్రతినిధులు చెప్పారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.పి. సింగ్ , జనరల్ సెక్రటరీ రాజీవ్‌రంజన్ చౌబే, ట్రెజరరీ బినీత్‌కుమార్‌సింగ్, వైస్ ప్రెసిడెంట్ గోవిందర్‌సింగ్ తదితరులు మాట్లాడుతూ.. ఈ నెల 13న జరిగే లోక్ సభ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పిస్తున్నామన్నారు.

కాంగ్రెస్‌ను నమ్మే స్థితిలో లేరు

కాచిగూడ:కాంగ్రెస్.. ఒక్క హామీ అమలు చేయకపోవడంతో ఆ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని గోల్నాక డివిజన్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు భరత్‌రాజ్ ముదిరాజ్ అన్నారు.

అందుబాటులో ఉంటా..గెలిపించండి

భోలక్‌పూర్, బోయిగూడ, ఐడీహెచ్ కాలనీలలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్

దండం పెట్టి చెబుతున్నా..అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

బోయిగూడలో పాదయాత్రకు తరలివచ్చిన బీఆర్ఎస్ కార్యకర్తలు

బన్సీలాల్‌పేట్/ఉస్మానియా యూనివర్సిటీ/బేగంపేట్, మే 7 : సికింద్రాబాద్ పార్లమెంట్‌లోని ఆరు అసెంబ్లీ సెగ్మెంట్‌లలో బీఆర్ఎస్ గెలిచింది. ఆ లెక్కన భారీ మెజార్టీతో తాను విజయం సాధిస్తానని సికింద్రాబాద్ ఎంపీ బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్ అన్నారు. మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరుతూ మంగళవారం బన్సీలాల్‌పేట్ డివిజన్‌లో ఎంపీ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ముందుగా బోలక్‌పూర్‌లోని శ్రీమల్లికార్జునస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి కృష్ణానగర్ కాలనీ, భోలక్‌పూర్, ఆంజనేయస్వామి కాలనీ, ఐడీహెచ్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీ, గొల్లకొమరయ్య కాలనీ వరకు ర్యాలీ కొనసాగింది. ఐడీహెచ్ కాలనీలో బన్సీలాల్‌పేట్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు ఏర్పాటు చేసిన ఎన్నికల కార్యాలయాన్ని తలసాని, పద్మారావు ప్రారంభించారు. 'ఓట్ ఫర్ కార్' అని రాసి ఉన్న బెలూన్లను గాలిలోకి వదిలారు. ఈ సందర్భంగా టి.పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ఇక్కడ గెలిచి ఎంపీగా, కేంద్రమంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి తాను చేసిన అభివృద్ధి కాకుండా జైశ్రీరామ్, మోదీ పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉన్న దానం నాగేందర్ బీఆర్ఎస్ నుండి గెలిచి ఇప్పుడు పార్టీ మారాడని, అలాంటి వారిని ప్రజలు తిరస్కరిస్తారన్నారు.

మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ఓడించి, సికింద్రాబాద్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్ భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ పాదయాత్రలో సనత్‌నగర్ ఎన్నికల ఇన్‌చార్జి బి.వెంకట్‌రెడ్డి, బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కే.హేమలత, మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి, బీఆర్ఎస్ పద్మారావునగర్ ఇన్‌చార్జి జీ.పవన్‌కుమార్ గౌడ్, నాయకులు ఏసూరి మహేశ్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు, కార్యదర్శి మహేందర్, పుష్పంత్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటరమణ, శైలేందర్, శ్రీరాములు, బాబు, సుధాకర్, ముక్కశ్రీను, సుధాకర్‌రెడ్డి, నాగలక్ష్మి, అమృత, దుర్గ, కౌసల్య, లావణ్య, లక్ష్మి, సరితలు పాల్గొన్నారు.

బేగంపేట పరిధిలో..

సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని బేగంపేట్ కార్పొరేటర్ మహేశ్వరి ఓటర్లను కోరారు. మంగళవారం బేగంపేట్ డివిజన్‌లోని భగవంతపూర్ ప్రాంతంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారంలో ఇంటింటా పాదయాత్ర చేసి ఓటర్లను కలిశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ పద్మారావుగౌడ్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బౌద్ధనగర్‌లో విస్తృత ప్రచారం

రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీగుళ్ల పద్మారావుగౌడ్‌కు మద్దతుగా బౌద్ధనగర్ డివిజన్‌లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పద్మారావును ఆయన సొంత నియోజకవర్గమైన సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ కట్టబెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మారావు కుమారులు రామేశ్వర్‌గౌడ్, కిరణ్‌గౌడ్, కోడలు శిల్పగౌడ్, స్థానిక కార్పొరేటర్ కంది శైలజ, నాయకులు గంగాపురం ఆంజనేయులుగౌడ్ పాల్గొన్నారు.

పజ్జన్న కోసం కదిలొచ్చిన బీఆర్ఎస్ బలగం



పద్మారావుకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

బేగంపేట్‌లో ఇంటింటికీ ఎన్నికల ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ మహేశ్వరి తదితరులు

రాంగోపాల్‌పేట్ డివిజన్‌లో పజ్జన్నకు మద్దతుగా ప్రచారం చేస్తున్న పార్టీ నాయకులు